# సినిమా పేజీ-

## ఫిలిం ఛేంబరు అధ్యక్షుడు:

ఆంధ్ర సినిటోన్ పనివాండ్లు తమజీతాల చికాకును తొలగింపుగా పరిష్కారం చేయించమని దక్షిణ యిండియా ఫిలింఛేంబరు అధ్యక్షుడు శ్రీ మూర్తి సత్యమూర్తి, అవరఖల్ వారికి మహజర్ పంపుకున్నారు, ఉత్తరాలు వ్రాసుకొన్నారుట-

పలికితే ఒట్టు-

కొన్నిమాసాలక్రితం ఆంధ్ర సినిటోన్ పనివాండ్ల తరఫున్నే ఒక ప్రతినిధి విశాఖపట్నమునుంచి మద్రాసుకు వచ్చి ఫిలించేంబరు అధ్యక్షుడు సత్యమూర్తి గారి దర్శనం గోరి చీటి పంపితే "పనిమీద ఉన్నాం గర్భానికి వీళ్లదని చెప్పమని వచ్చిందట. 970 మైళ్లు రు 19-4-0 లు రైలుచార్జి తగులబెట్టివచ్చిన ఒక పెద్దమనిషికి దేశాభిమాని దర్శనం గూడా కాలేదంటే ఇక జమీందార్లనూర్చి అనుకోవలనా అంటూ?

పోనీ వాండ్ల విషయం పరిష్కరించకుంటేమానె, ఒక జవాబన్నా వ్రాయకూడదా? వచ్చిన మనిషికి దర్శనమన్నా యివ్వకూడదా?

ఎందుకండి లీగ్ ఆఫ్ నేషన్సు వంటి యీఫిలిం ఛేంబరు?

★

## వై. వి. రావు:

విశ్వమోహినిలో విలీనుడై యున్నాడు. మే ఫస్టున షూటింగ్ ప్రారంభమట. లలితాదేవి, రాజరత్నం, రావుగారలు ప్రధాన పాత్రధారులట.

★

## పుష్పవల్లి:

బెజవాడలో శ్రీ మోహన ఫిలిమ్సులిమిటెడ్ వారు "మేనకోడలు" అనే సాంఘిక చిత్రాన్ని తీయనున్నారట. షూటింగ్ ఈనెల 24 తేదీననే అంటున్నారు, అందచందాల పాలపెల్లి, హావభావాల కల్పవల్లి, తెలుగుతారల జాబిల్లి, పుష్పవల్లి యిందులో ప్రముఖభూమిక నిర్వహిస్తుందట. చిన్న శ్రీ నారాయణకాళీ డైరెక్టు చేస్తారట.

రుచి ఏలా ఉంటుందంటారు?

★

## దక్షయజ్ఞం:

పుల్లగూర శేషయ్యను యజ్ఞం చేసిన చిత్రపు నరసింహారావుగారు దక్షయజ్ఞం తీస్తారట.

నక్షత్రం బాగుంటే యిది విజయవంతం కాగూడదా ఏమిటి?

★

## గర్వభంగం:

ఈస్టిండియా ఫిల్ముకంపెనీవారు తెలుగులో గరుడగర్వభంగం తీస్తారట.

★

## భూకైలాస్:

సరస్వతిసినీఫిలిమ్సు శేబగిటటీవారి పౌరాణిక చిత్రం "భూకైలాస్" సుందర్రావు కటకర్ణి దర్శకత్వాన తయారౌతున్నది. శరవేగంతో-

రాయప్రోలు - లక్ష్మీబాయి మున్నగు ప్రముఖ నట నటీవర్గం యిందుపాల్గొంటున్నది.

ఆర్టుడైరెక్టరు మన శర్మగారే!

★

వాహినీవారి "సుమంగళికి" అలంకరణాలన్నీ పూర్తి అయినవి. ఇక పిటలమీద కూర్చోవడమే!

మే నెలలో నట ముహూర్తం-

విజయీభవ!!

★

## పతివ్రత:

మన పుల్లయ్యగారి పతివ్రత కొల్హాపూరులో గుణవంతులింట, కళాకోవిదులపజ్జ, విజ్ఞానధనుల సాదరమున పెనపెన ప్రవర్ధమానయై-

★

## కాలచక్రం:

పూర్ణగర్భవతి. సుఖప్రసవ ముహూర్తంకోసమే అందరు ఎదురుచూస్తున్నారు.

★

## ఇల్లాలు:

హరిజనసమస్య (మాలపిల్ల)- జమీందారీ సమస్య (రైతుబిడ్డ) ఆంధ్రలోకంలో రామబ్రహ్మంగారి కీర్తిని వన్నెల గాయించినట్లు గృహిణీత్వం గూడా ప్రకాశింపజేయుదా?

★

## రోహిణి:

రోహిణీ పిక్చర్సువారు "పింయారి" "భక్తకన్నప్ప" "కంబరస్వామి" తీస్తారట- పీటిని ఫిలింపితామహ హెచ్. యం. రెడ్డిగారు డైరెక్టు చేస్తారట-

★

మళ్లీపెళ్లి:— పెళ్లిఖర్చు లెక్కంటో మర్లినవి.

చండిక:— ఆసించినంత ఫలితంలేదు.

కాళిదాస:—..............ఊహూ.

---

# వార్తలు-

లక్నోలో ఒక ఉపాధ్యాయుడు ఒక ప్రభుత్వోద్యోగికి లంచమిచ్చాడని కేసు తేబడ్డది. విచారణలో ఉపాధ్యాయుడు, ఉద్యోగి గుణం కనిపెట్టడానికి ప్రయత్నించానన్నాడు. యిది నమ్మ వీలులేదని రు 75 జుల్మానా వేశారు.

★

మౌలానా యాకుబ్ హసన్ గారు మరణించినందువల్ల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ సభ్యులలో ఒకస్థానం ఖాళీ అయింది. దానికి గుంటూరు నరసింహారావుగారు ప్రత్యర్థిరహితంగా ఎన్నుకోబడ్డారు.

★

ఝాన్సీజిల్లా నొగట గ్రామములో 3 సం॥ పుట్టినుడు భాగవత, భారత, రామాయణ, భగవద్గీతలలోని శ్లోకముల నెక్కడడిగితే అక్కడ చెబుతాడు.

★

శ్రీ న్యాయవాదులకు ప్రభుత్వోద్యోగాలివ్వాలని మిస్. ఎం. ఏ. జానకి, మిస్. ఎం. ఏ. కల్యాణి (ప్లీడర్లు) మద్రాసు చీఫ్ సెక్రెటరిగారితో మాట్లాడారు.

★

హైదరాబాదు సంస్థానంలో తాటికల్లువలన సంవత్సరానికి సర్కారువారికి 1 కోటి 33 లక్షల రూపాయల ఆదాయం.

---

## సమ్మెలు

### బాన్స్‌బారియా

ఇచ్చటి జ్యూటు మిల్లులోని పనివాళ్ళు షుమారు 7500 మంది 18 వ తేదీన సమ్మెకట్టారు. ఇప్పటికి 3 స్లు హిందువులు అరెస్టు కాబడ్డారు. పికెటింగు శాంతియుతంగా జరుగుతున్నది. అందువల్లనే మిల్లుమూసి వేయవలసి వచ్చింది. పోలీసులు కాపలా వుంటున్నారు.

★

### నాగపూరు

ఎంప్రెసు మిల్లు ఏప్రెల్ 7వ తేదీన సమ్మె ప్రారంభించినవి. ఇంకా సాగుతూనేవుంది సమ్మె. ఏప్రెల్ 29వ తేదిలోగా కార్మికులు పనులలో చేరకున్నచో పనులు పోవునని యజమానులు ప్రకటించి, 20వ తేదీన మిల్లుమూశారు.

★

మోడెలుమిల్లు యిదివరకే మూయబడి, 18వ తేదీన సమ్మె దారులను వారంరోజులు నోటీసిచ్చారు.




— లోధ్ర —

గర్భాశయ రోగ నివారిణి

కేసరికుటీరం — మద్రాసు.

అన్నిటిలోకి శాస్త్రసమ్మతముగా తయారుచేయబడిన యింగువ యిదే.

టి.టి. సైన్‌ఫిక్ మిక్స్ ఇంగువ

ఇంగువ ప్రతిరోజూ వాడుతున్నారు. యిందులో అనేక రకాలున్నాయి జాగ్రత్తగా పరిశీలించాలి. మామూలు ఇంగువలో రసాయనిక గుణములుమినహా, సువాసనమాత్రమే వుంది.

అదే మిమ్ములనాకర్షిస్తున్నది.

శాస్త్రరీత్యా, రసాయనిక గుణములతో 17 సంవత్సరములుకృషిచేసి టి. టి. ఇంగువను తయారు చేశాము.




ఉచితం! కోరికే చాలు!!

హనుమాన్ మంత్రకవచం.

మహిమగల మంత్రకవచము చేయించి ప్రయోగించిన మహా మంత్రశక్తితో మీకోరిక నెరవేరును. ప్రతివారు కోరదగినది. లాటరీ, జూదము, సుగ్రహము, స్త్రీవశీకరణము, శత్రునాశనము మొదలైన కార్యములు సాధించును. పూర్తివివరములకు పోస్టు ఖర్చులకు 2 అణాలు పంపిన చాలును.

ఎ. వి. ఆశ్రమం, చికాకోలు.

## ఆర్టిస్టు-

ఆకర్షణీయంగా, అందంగా ఉండాలంటే అర్టిస్టుచేత బొమ్మలుగాని, అక్షరాలుగాని వ్రాయించి ప్లాకు చేయించి ప్రకటించాలి.

తేలికగా, ఆకర్షణీయంగా వ్రాసే ఆర్టిస్టు కావాలంటే—

పి. శేషయ్య,
C/o ఆర్టిస్టు
జమీన్ రైతు, నెల్లూరు.



వాహినీవారి "సుమంగళి" లోని కుమారి.

# మన కొమ్మారెడ్డి అస్తమయం



ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ అధ్యక్షకత్వమును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సహాయకార్యదర్శిత్వము, చిరకాలము సమర్థతతో నిర్వహించి రైతులోకమునకు చిరస్మరణీయ సేవ గావించిన కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారిని తెలియనివారుండరు.

ఈయన పెద్ద మహోన్నతవిద్యలో ఆరితేరినవాడు కాడు. యూనివర్సిటీ విద్య అసలే లేదు. కాని ఎంతో క్రమశిక్షణాయుతమైన జీవితము గలవాడు.

ఈయన తనజీవితమందలి చివర 3, 4 సం॥లు రైతు సేవకై ధారబోశాడు. శాహుకారుల తీరమందున్న యిచ్ఛాపురము నుంచి బయలుదేరి, కాలినడకను మద్రాసు చేరి, రైతుసేనా నాయకుడుగా రైతుకూలీయాత్రను సాగించి, రాష్ట్రమంతా రైతుసంచలనము కలిగించాడు.

ఈ యనస్వగ్రామమైన పోతునూరులో 19 తేదీ మరణించినాడను వార్తకు రైతుసంఘాలే గాక, సామ్యవాద, యువక, కాంగ్రెసు సంఘాలు కూడా దుఃఖించినవి.

ప్రస్తుతదేశ పరిస్థితులలో యిట్టి ఉత్సాహ సంపన్నుని యువక నాయకుని దివంగతుడగుట దురదృష్టమును సూచించును.

★

తూ. గో. జిల్లా బయ్యన గూడెంలో 20 తేదీ జరిగిన జిల్లా రైతు మహాసభలో కొమ్మారెడ్డిగారి అస్తమయాన్ని గూర్చి శర్మ గారియిలా చెప్పిరి.

"నేడు నా ప్రియమిత్రుడు, నిరాడంబరి కర్మవీరుడును, సుప్రసిద్ధ కాంగ్రెసు భక్తుడును, అయిన కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారి అకస్మిక మరణ సంభవితమైన దుఃఖభారమునుండి ఇంకనూ తేరుకోలేదు. అందుచేత నేను ఉదయం సభకు రాజాలనని ఉత్తరమంపితిని. కాని యిందువల్ల పొందబోవు నిరుత్సాహము తెలిసికొనిరము. ఇప్పటికు నమ్ముట లేదను మూర్తిగారి ఆత్మశాంతికై సహాయపడిన వారిని గురుని నమ్ముట వలనను నేడు మీ సమక్షమున నిలుచుటకు కారణమైనదని చెప్పుచు మూర్తి గారి సేవాస్మరణతో సభ ముకుళితమైనది. (సభ్యులు మౌనముండు)

— కె. సుందరేశ్వరశర్మ.

★

కొమ్మారెడ్డిగారి మరణవార్త చూచినప్పుడు హృదయం ఆగిపోతుందా అనిపించింది. వారి అఖండ రైతుయాత్రలు ఆంధ్రదేశమంతటిని ఊపివైచినవి. ఇంతటి రైతుసేవకుని కోల్పోవుట విచారకరము.

ఆదినారాయణ రెడ్డి,
కడప కాం॥ ప్రెసిడెంటు.

★

సోదరుడు సత్యనారాయణమూర్తి గారిమరణం ఆంధ్రుల నందరిని దుఃఖాంబుధిలో ముంచినది.

ఆంధ్రరైతు సంఘానికి అధ్యక్షుడు, కార్యదర్శిగా నుండి గంజాంనుండి మద్రాసువరకు రైతుయాత్రకు అధినాయకుడై ప్రభోధమొనర్చి రైతుమండలి శాశ్వత కృతజ్ఞతకు పాత్రులైరి.

పశ్చిమగోదావరి కాంగ్రెసు అధ్యక్షులై చేసిన సేవ అపారము,

వీరి విమలవర్తన, నిరాడంబర సేవ, అనన్యసామాన్యమైనది.

వీరి ఆత్మకు శాంతి చేకూరుగాక.

—గొట్టిపాటి బ్రహ్మయ్య.

★

అయ్యో! కొమ్మారెడ్డి అస్తమయం నన్ను స్తంభింపజేసింది. ఆయన నిర్విరామంగా ఉన్నా, ఆంధ్ర రైతాంగానికి చేసినసేవ చేసెంతని వర్ణింపను.

ఆయన గారి అస్వస్థత మామూలే ననుకొన్నాను. సత్యాగ్రహము సందర్భమున ఒకమాటు చూచన్నాను. రాకపోకలు చేయాలని యిప్పుడు విచారపడుచున్నాను. ఇంతలో ఆయన మరల విడిచిపోతారనుకోలేదు.

ఈ పిడుగువంటి వార్త జైలులోనున్న రంగాగార్ని ఎంతైనా వ్యాకులపరుస్తుంది. ఈలోటు ఆంధ్ర రైతాంగానికి తీరనిది.

నిరుపమాన సుగుణశీలురగు వీరి ధర్మపత్నికి, తనయునికి నా ఓదార్పులు.

వీరియాత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక.

—భారతీదేవిరంగా.

★

మిత్రులు సత్యనారాయణమూర్తి గారి మరణము ఆంధ్రకాంగ్రెసు వర్గానికేగాక రయితులోకమునకు తీరనిలోటు. కాంగ్రెసులోని రైతు నాయకులకు వీరిసేవ రెట్టింపుచేసిన మరువరానిదియు. ఆంధ్రదేశము నొకటినుండి చివరివరకును రైతుదండును నడిపించి నాయకత్వము వహించి పల్లెలలో విశేషముగా ప్రచారము గావించిరి. తన ఆరోగ్యమునుగూడా సరకుచేయని త్యాగశీలి. యిట్టిమిత్రుని మరణవార్త హృదయమును ద్రవింపజేయుచున్నది. కొమ్మారెడ్డివంటి మిత్రుని, రైతునాయకుని, కాంగ్రెసు సేవకుని యిట్టి సమయమున కోల్పోయిన ఆంధ్రరైతాంగమునకు, విశేషముగా వారిముఖ్య వారిసేవలనుగూర్చిన నా హృదయపూర్వక సానుభూతి వందిస్తున్నాను.

ఎ. వెంకటనారాయణరెడ్డి.

## ప్రళయము

## ప్రశాంతము

పెద్ద ప్రళయానికిముందు ప్రపంచమంతా చాలా ప్రశాంతంగా ఉంటుందంటారు. ప్రళయానంతరం తిరిగి అంతా ప్రశాంతంగానే ఉంటుంది. ఇది మీరెరుగుదురు. కాని, ప్రళయం...ప్రశాంతం... రెండూ ఒక్కసారే ఉండటం మీరు కనివిని ఎరుగరు. ఊహించుటయూ కష్టమే. ఎవా ప్రేమచే ప్రళయమూర్తి నికూడా ప్రశాంతపురుషుని చేసింది మీరా. చూడండి. మీరాబాయి త్వరలోవస్తుంది




*Distributors:*
**Navyakala Films Ltd,**
*Sri Desikachari Road*
MYLAPORE :: MADRAS

*Producers:*
**Sree Sitaram Pictures**
*(Proprietor : T. Nagapotha Reddy)*
GANDHINAGAR :: BAZWADA

# మే నెలలో ప్రధాన ఆంధ్రనగరాలలో విడుదల

నవీనభారత్ వారి
ఆదర్శకళా సృష్టి

# కాలచక్రం




**Bookings:** K RAJAGOPALA REDDY Esq.,
*St. Thome High Road, Mylapore, MADRAS.*


## రైతుబిడ్డ నిషేధము.

## బొబ్బిలి-మందసా-తర్ల ఎస్టేట్లలో గూడానా?

ఇదివరకు సారథివారు రైతుబిడ్డ ఫిలిము వెంకటగిరి తాలూకాలోనే గాదు గూడూరు డివిజనులోగూడ నిషేధింపబడినది అంటే గవర్నమెంటు తాలూకాల్లోగూడా అన్నమాట.

కాని యిప్పుడు బొబ్బిలి, మందసా, తర్లా, ఎస్టేట్లలో గూడా ప్రదర్శించడానికి వీల్లేదని మద్రాసు గవర్నరుగారు ఉత్తర్వు చేశారు.

అలాంటప్పుడు ఈఫిలిం సెన్సార్ బోర్డుకు వెంకటగిరి ఏమను మాటకో? ఆ వెంకటగిరి సర్కిల్ యిన్స్పెక్టరువంటి మహాపురుషునికే సర్వాధికారాలు యిస్తేనే చాలదా?

ఇంతకు ఇది అజ్ఞాతవాసం పీరియడ్ గదా?




1 గంటలో యౌవ్వనము ఉత్కృష్టమైన సౌఖ్యమును పొందు భాగ్యము మా సుప్రసిద్ధ 'రమణ విలాసిని' వలన కలుగును. ఒక గంట ముందుగ పాలతో ఒక మాత్రను సేవించినంతట వృద్ధుడు సయితము నవయౌవ్వనుడగును.

వెల రూ. 1/-

రాజవైద్య నారాయణజీ కేశవ్‌జీ.
(7) 184 మైనా బజారురోడ్డు, మదరాసు.


### నెల్లూరుతాలూకా పిడూరు విలేజీ మునసవ్ కోర్టులో.

శివిల్ నెం 2 ఆఫ్ 40.

వమ్మెన శిద్దయ్య— వాది.

కనుపర్తి పిచ్చయ్య వరక్, శిద్దన్నడు; సాకిన మనుబోలు గ్రామం. } ప్రతివాది.

ఈ నెంబరున వాది రూ 38—14—2 లకు దావా చేసియున్నారు. ప్రతివాదికి శ్రీ నెల్లూరు జిల్లాకోర్టు ద్వారా నోటీసులు పంపినను జారీ చేసుకొనక దాగినాడని నోటీసులు వాపసు కాబడినవి. తిరుగా వాయిదా 15-5-40 తేదీ వాటికి వాయిదా వేసియున్నారు. ప్రతివాదికి ఆక్షేపణలు యున్నయడల ఆరోజు హాజరుఅయి తెలుపునదేది, లేనంతట ఎక్సుపార్టి చేయబడును.

యం. జానకిరామయ్య,
వాదితరఫున యేజంటు.

### పిడూరు విలేజీ మునసవ్ కోర్టులో.

శివిల్ నెం 10 ఆఫ్ 39.

[illegible]— వాది.

పొన్న వారిగారి వెంకటసుబ్బయ్య, సాకిన మనుబోలు మజరా, [illegible] మాలవాడ గ్రామం. } ప్రతివాది.

ఈ నెంబరున ప్రతివాదిమీద రూ 25-0-0 లకు దావా దాఖల్ చేసియున్నది. అయిదు పర్యాయములు నెల్లూరు జిల్లాకోర్టు ద్వారా నోటీసులు పంపినను జారీ కాలేదు. తిరుగా వాయిదా 10—5—40 తేదికి వేయబడియున్నది. ప్రతివాదికి ఆక్షేపణలు యున్నయడల ఆరోజున హాజరుఅయి తెలుపుకోవలెను. లేనంతట ఎక్సుపార్టి చేయబడును.

యం. జానకిరామయ్య,
వాదితరఫున యేజంటు.

# * వార్తలు - వాఖ్యలు *

## మొలలోతు దుఃఖంలో మోకాటిలోతు సుఖం.

యిండియన్ యిన్ఫర్మేషన్ పత్రికలో గవర్నమెంటు, హిందూదేశంలోని చేతిమగ్గం నేత పరిశ్రమాభివృద్ధి నిమిత్తం, 3 లక్షల 50 వేల కంబళ్లను 1940 సం॥ సెప్టంబరు నెలాఖరులోగా తయారుచేసే పరతుమీద, ఆర్డరిస్తానికి సిద్ధంగా నున్నదని, శాటికాయంత అక్షరాలలో ప్రకటించారు.

రెండవది యీ యుద్ధసమయంలో హిందూదేశ పరిశ్రమలకు, నోటుకు 12 లక్షల రూపాయల ఆర్డర్లు వస్తున్నవి.

*

## గొరగ్గా మిగిలిందేజుట్టు.

1940 సం॥ హిందూదేశ రక్షణ బడ్జెటు చూడండి:-

| | | |
|---|---|---|
| మామూలు బడ్జెటు | రు 36,77 | లక్షలు |
| ధరలు పెరిగినందువలన | 2,00 | ,, |
| హిందూదేశ యుద్ధప్రయత్నములకు | 6,59 | ,, |
| ఇతర ఖర్చులు | 8,16 | ,, |
| మొత్తం | రు 53,52 | లక్షలు |

భారతదేశము ఈ యుద్ధంలో ప్రవేశించుట కిష్టములేదు. అయినప్పటికి బ్రిటిషువారీ యుద్ధములోకి లాగారు. హిందూదేశ యుద్ధప్రయత్నములకని- యింకా యేమేమో ఖర్చులు నెత్తినేసి రుద్దుతున్నారు. ఖర్చయితే అయింది, యుద్ధాశయా లేమిటో చెప్పండయా అంటే ఊహూ- స్పష్టం జేయరు.

★

## కష్టంలో సుఖం.

1940-41 సం॥ భారతదేశ బడ్జటు చూడండి. దేశంలోని రవిన్యూ మొత్తం రు 85,43 లక్షలు.

| | | |
|---|---|---|
| ఖర్చు— | 92,59 | ,, |
| లోటు— | 7,16 | ,, |

ఇంతఖర్చు ఆలంతేఆయింది- పోనియ్యండి. బ్రిటీషు సామ్రాజ్యస్థమైన కాలనీలు, అధినివేశదేశాలలోని యూరోపియనులకు, భారతదేశంలోని సివిల్ మిలిటరీ ఉద్యోగాలివ్వడం యెక్కడి న్యాయం! అవి భారతీయులకే యివ్వగూడదూ?

★

## మన గవర్నమెంటైతే

నవంబరు 15 మొదలుకొని డిశంబరు 15 వరకు వివిధవృత్తులలో పనిచేయుచున్న 4 లక్షల బ్రిటిషు కూలీలకు, ధరలు పెరిగినవని, కూలీల హెచ్చించారు.

ఈలా జీతముల హెచ్చించమనే, బొంబాయిలో నేతమిల్లుల కూలీలు, కలకత్తా హౌరాలో పాకీవారు, కాన్పూరులో ఏలూరులో పనివాండ్లు- ఇంకా యెందరో- సమ్మెలు జేస్తున్నారు. మన గవర్నమెంటైతే యుద్ధపుబోనసు యివ్వదూ?

★

## భారత సైనికుని ఖర్చు.

ప్రస్తుతం బ్రిటిషువారు తమసైన్యంలో నున్న ప్రతివానికి సం॥ 1 కి- 600 నవరులు, వారాయుధమైన సైనికునికి సం॥ 1 కి 2500 నవరులు, నావికా సైనికునికి సం॥ 1 కి 650 నవరులు యిస్తున్నారు.

భారతదేశం ప్రస్తుతం యుద్ధంలోకి లాగబడియున్నది. అందువల్ల భారతదేశంలోని ప్రతిమనిషి సైనికుడే! ఎలిమెంటరీస్కూలు ఉపాధ్యాయుడు కూడా సైనికుడే! మలబారులో ఎలిమెంటరీస్కూలు పంతులకు రు 3-0-0 లిస్తున్నారు.

కాబట్టి భారతీయసైనికుని ఖర్చు రు 3-0-0.

## అదొకందుకు - ఇదొకందుకు.

1914 సం॥ ప్రపంచ యుద్ధంలో జర్మను ఫిరంగి గుండ్ల నెదుర్కొనడానికె, బ్రిటిటీవారు ముందు భారతసైనికుల నిలువబెట్టారు.

అప్పుడు జర్మనువారు, అనాగరకులయిన భారతీయులతో మొదటనే మమ్మల యుద్ధముజేయమనుట, పాశ్చాత్య నాగరికయుద్ధ సూత్రముల నిర్లక్ష్యము చేయుటన్నారు.

భారతీయులు, భారతయుద్ధంలో వెన్నుజూపక, ఏమరుపాటున యున్నవానిని, రథ సారధిని యుద్ధభేరి మ్రోగించువానిని, కత్తి నేలపైచిన వానిని, శరణుజొచ్చినవానిని సంహారింపక యుద్ధం జేసిన వీరులని, శౌర్యశైర్యస్థయిర్యము గలవారని, అటు బ్రిటిషువారికి తెలుసు- ఇటు జర్మనువారికి తెలుసు.

అందుకనె బ్రిటిషువారం ముందు భారతీయులను బెట్టారు. వీరిని తప్పించుకొని మనవాకి శత్రువస్తాడా అనుకొని.

అందుకనే జర్మనీవారు, వీరితో నేంటి యుద్ధమేమిటనుకొని, తప్పించుకొనుటకు, అనాగరికులయిన భారతీయులతో యుద్ధముజేయమనుట, మన యుద్ధసూత్రముల చిన్నజూపు జూపుట అన్నారు.

★

## సర్టిఫికేట్.

ఇటీవల, కన్సర్వేటివ్ అగు రైట్ ఆనరబుల్ ఆమెరి, యునైటెడ్ ప్రెస్ వారితో ఇండియాకు స్వాతంత్ర్యార్హస్థితి వచ్చిందన్నారు. నిజంగా ఇది ఒక అమూల్యమైన సర్టిఫికేటు. బ్రిటిషువారికీయనపై యిక సతాదేహించర నే తోస్తుంది—

★

## పెన్నదాటితే పెరుమాళ్ల సేవ.

మిత్రమండలివారు అన్యాయంగా నార్వే డెన్మార్కుల తాటస్థ్య భంగము కావించారని, వారిచే స్వాతంత్ర్య భంగముకలుగకుండ కాచుటకై తాము డెన్మార్కు నార్వేల ఆక్రమించామని, ప్రస్తుత సంగ్రామానంతరము ఎవరి ఎవరి హక్కులు వారికివ్వబడునని జర్మని అంటున్నది-

హాల్లాన్ గారి చివరి ప్రసంగంలో "ప్రస్తుతం తాటస్థ్యం వహిస్తుందికష్టా" అన్నారు. జపాను నేనిప్పుడొకదాంట్లో తగుల్కొనివున్నాను. నా కితరుల విషయం పట్టుకున్నది. ఈ పరిస్థితుల్లో జర్మనీ మిత్రమండలివారిచే చేతిలో పచ్చడి పచ్చడి అవుతుంది. ఇక నార్వే డెన్మార్కులకు హక్కులిచ్చే దక్కడ?

—

## జమీందారీ బిల్లు

మద్యరాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గమువారు నెగ్గించిన చివరబిల్లగు జమీందారీబిల్లును మ. రా. గవర్నరుగారు సైప్రాయిగా రకే అనుమతి నిమిత్తం పంపారు.


సకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము





# అ మృ తాం జ న ము




## తామర మందు

సకలవిధములైన చర్మ
వాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును




వెలలు వెండికన్నను చాలాసరసము.

## "యుపర్ శిల్వర్" & "శిల్వరైట్"

అను నూతన లోహముతో మన దేశములో తయారుకాబడు, టిప్పన్లు, తట్టలు, గిన్నెలు, గరిటెలు, మూతలు వగైరా పలువిధములైన సామానులు మావద్ద విక్రయించబడును. యివి గిల్టుసామానులు కావు. వెండిలో సమానముగా ఉపయోగపడు గ్యారంటి సామానులు

సోల్ యేజంట్సు:—

సి. వి. శేషగిరిరావు అండు సన్సు,

సంతపేట, :: :: నెల్లూరు.

## రామకృష్ణ ఖాదీభాండారం

★ ట్రంకురోడ్డు— నెల్లూరు. ★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీపేటు, రాజపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం.

రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

# సమ్మెలు

## ఏలూరు

జ్యూటుమిల్లు తగాదా
800 మందికి కూలీలేదు.

ఏలూరు జ్యూటుమిల్లులో పనిచేయుకూలీలందరు తే 9-3-40 దీని ధరలు పెరిగి నందున హెచ్చుకూలీ నిమిత్తం సమ్మెచేయుట నాలుగు రోజులు సమ్మె సాగినతర్వాత ఏలూరు డిప్యూటీ కలెక్టరుగారి సమక్షమున కూలీల ప్రతినిధులకు యజమానులకు మధ్య రాజీకుదురుట ఉభయులు అగ్రిమెంటు వ్రాసుకొని సంతకాలుచేసి, కలెక్టరు గారి సంతకమైన తర్వాత కూలీలు పనిలోచేరుట తెలిసిన గ్రంథమే!

అగ్రిమెంటు ప్రకారం నిలుపబడక, మరల ఏప్రెలు 1 వ తేదినుండి తప్పక రోజంగా యజమానులు పనిచేయనున్నారు.

అంతట కూలీలు తీర్మానాల మూలకంగా తమ అసమ్మతిని తెల్పారు. అగ్రిమెంటు ప్రకారం టైముకు పనికివెళ్లేటప్పటికి తాము చెప్పిన టైముకు రాలేదని యజమానులు గేట్లుమూసేశారు. దాని మీద కూలీలంతా బయటనుండవలసి వచ్చింది. ఈలా యీ 18 రోజులనుండి 800 కూలీలుపని లేక పట్టుదలతో ధైర్యంతో అగ్రిమెంటుకు కట్టుబడియున్నారు.

అగ్రిమెంటును అమలుజరుప వలసిందని కలెక్టరుగారిని కూలీలు కోరుచున్నారు.

ఏలూరు జ్యూట్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి గారపాటి సత్యనారాయణ గారు ప్రభుత్వోద్యోగులు పట్టణ కాంగ్రెసు సంఘము, మునిసిపల్ కౌన్సిలర్లు యింకా పట్టణములోని యితర పెద్దలంతా గౌరవ ప్రదమైన పరిష్కారానికి తోడ్పడుదని ఘోషిస్తున్నారు. ఇంత అన్యాయానికి దిగిన యజమానులవల్ల పర్యవసానం యేలా తేలుతుందో!

*

## పొగాకు కంపెనీలు

తెంగుటూరు, మోంఘేరు, సహారాన్పూరు, కలకత్తాలలో యింపీరియల్ టుబాకో కంపెనీ పనివారల సమ్మెలు యింకా సాగుతూనే వున్నవి. యజమానులు విదేశస్థులు. రాజీకి అంగీకరించడంలేదు. కార్మిక సంఘమును యజమానులు గుర్తించడంలేదు. సమ్మె శాంతింగానే సాగుతూవుంది.

సహారాన్పూరులో 144-వ సెక్షను అమలులో పెట్టారు. ఫాక్టరీకి దూరంలో సభలు [illegible] పోలీసులు [illegible] చేయుచున్నారు. [illegible] [illegible] గాయములు తగిలినవారు ఆస్పత్రులో వుంటున్నారు.

ఈవిదేశీయ యజమానులు తమదేశంనుండి డబ్బుతెచ్చి, పెట్టుబడిపెట్టి యిండియాలో వ్యాపారం చేయుచు కోట్లకొలది లాభం పొందుచున్నారు. వీరి ఫాక్టరీలలో పనిచేయు కార్మికులకు చాలా అన్యాయం చేస్తున్నారు. కావున్న ఫాక్టరీలలో తయారగు సిగరెట్లను భారతీయులు కొనరాదు.

ఈ కార్మికులపట్ల సానుభూతిని, భారత కాంగ్రెసు తరఫున రాష్ట్రపతి ఆజాద్‌గారు తెల్పారు.

*

## బొంబాయి

ఇప్పటికీ వరులు కొవాటీ కంపెనీపనివారు జీతవాళ్ళి వృద్ధికోరుచూ 18 వ తేదీనసమ్మెకట్టారు

*



# సుమంగళి

a B.N. REDDI - RAMNOTH - SEKAR production

★

అభినయానికి — అందానికి
రచనకు — రసపరిపుష్టికి
ఈడులేని ఉత్తమ చిత్రం
(సుమంగళి.)
పండిత పామరభేదం లేకుండా
అన్ని తరగతులవారిని — అభిరుచులవారిని ఆనందడోలికలలో
ఉయ్యాలలూగించే ఉజ్వల చిత్రం
త్వరలో వస్తున్నది. ఎదురు
చూడండి!

★



A VAUHINI PICTURE
DISTRIBUTED by VAUHINI
43, ACHARAPPAN STREET - MADRAS

SEKAR

## కలకత్తా

ఇప్పట 18-వ తేదీన 4 జనపనార మిల్లులు, కార్మికులు సమ్మెకట్టి పనిలోకి రానందువలన మూసివేయబడినవి. దీనివలన షుమారు 13 వేల మందికి పనులులేవు.

★

## సీరాంపూరు

ఒక నేతపనివాన్ని బర్తరఫు చేసినందుకు గాను, నేతకై తమకిచ్చిన జనపనార నూలు ఏమీ బాగాలేదని ఇప్పటివారు షుమారు 5500 మంది 18-వ తేదీనుండి సమ్మెచేస్తున్నారు.

★

## ఝరియా

ఇప్పటి బొగ్గుగని పనివారు 2 వేలమందిసమ్మె సాగిస్తున్నారు. [illegible] అరెస్టుయినారు. 5 గురికంటె యెక్కువమంది గుంపుగా చేరకూడదని 144 సెక్షను 20 తేదీన ప్రయోగించారు.

కొరవ 2-వ పేజీలో—




N.V. Ramanaidu, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore.